క్లుప్తంగా...

నేడు కోటలో 4వ బోనం పూజ

గోల్కొండ: బోనాల ఉత్సవాల్లో సందర్భంగా గోల్కొండ కోటలో నేడు 4వ బోనం పూజ జరగనుందని గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవార్ల వృత్తి పని సంఘం అధ్యక్షుడు బొమ్మల సాయిబాబాచారి తెలిపారు. జదాంబిక మహంకాళి అమ్మవార్లకు ఆషాఢ మాసంలో మొత్తం 9 పూజలు జరుగుతాయి. ఇందులో భాగంగానే నేడు 4వ పూజ జరగనుంది.

అమ్మవారిని దర్శించుకున్న బీసీ కమిషన్ చైర్మన్



చాంద్రాయణగుట్ట: లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారిని బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్‌రావు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ మాజీ చైర్మన్‌లు మాణిక్ ప్రభు గౌడ్, వెంకటేష్, ప్రధాన కార్యదర్శి మారుతీయాదవ్, కన్వీనర్ అరవింద్‌గౌడ్‌తో పాటు చంద్రకుమార్, శేషు నారాయణ, విట్టల్ తదితరులు ఆయనను ఘనంగా సన్మానించారు.

అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ



పూజల్లో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

గౌలిపురా: గౌలిపురా భారత్‌మాత, కోట మైసమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారికి శనివారం పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు ఎర్మనీ కై లాష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేఎస్.ఆనంద్ రావ్, సలహాదారులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు బి.వై.శ్రీకాంత్, కోశాధికారి బొడ్డు సాయిబాబా, రిషికేష, రఘునందన్‌రెడ్డి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం ఈఓ భ్రమరాంభికను సన్మానించారు.

విజయవాడ బంగారు బోనం ఏర్పాట్ల పరిశీలన



చార్మినార్: సప్తమాతృకులకు సప్త బంగారు బోనం కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారికి బంగారు బోనంతో పాటు పట్టు వస్త్రాలు ఒడిబియ్యం సమర్పించనున్న నేపథ్యంలో శనివారం ప్రతినిధుల బృందం ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ కమిటీ చైర్మన్‌తో పాటు ఈఓను కలిసి చర్చించారు. ఆదివారం ఉదయం భాజా భజంత్రీలతో పోతరాజు, కళాకారుల నృత్యాలతో విజయవాడ బ్రాహ్మణ వీధి నుంచి దుర్గ గుడికి వెళ్లనున్నట్లు ప్రతినిధులు గాజుల అంజయ్య, మధుసూదన్ యాదవ్, అనంతోజీ హన్స్‌రాజ్, కోటిరెడ్డి తదితరులు తెలిపారు.

రేపు బోనాల ఉత్సవ్ అవార్డుల ప్రదానం

గన్‌ఫౌండ్రీ: ఈనెల 3న రవీంద్రభారతిలో శ్రీ మహంకాళి మహేష్ గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలువురికి బోనాల ఉత్సవ్ అవార్డులను ప్రదానం చేయనున్నట్లు ట్రస్టు అధ్యక్షుడు అరవింద్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు శనివారం రవీంద్రభారతిలో బోనాల ఉత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్‌అలీతో పాటు పలువురు ప్రముఖులు విచ్చేయనున్నట్లు తెలిపారు. గోవింద సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ బీజేపీ



జియాగూడ: జియాగూడలో బీజేపీ ఎంతో పటిష్టతతో పనిచేస్తుందని కేరళకు చెందిన బీజేపీ ప్రతినిధి అఖిల్‌లాల్ అన్నారు. ఈ మేరకు శనివారం జియాగూడలో శక్తికేంద్ర ప్రతినిధులు, బూత్‌కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులతో కలిసి డివిజన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ్ నేతృత్వంలో ఇంటింటికీ బూత్‌స్థాయి ప్రచారాన్ని చేపట్టారు. గోల్కొండ జిల్లా డైయిరీసెల్ కన్వీనర్ శివకుమార్‌యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌యాదవ్, నరేష్, రాజ్‌పోల్, సంతోష్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



పురస్కార గ్రహీతలతో ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి తదితరులు

గన్‌ఫౌండ్రీ: వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని శాసనమండలి సభ్యులు ఎస్.మధుసూదనాచారి అన్నారు. శనివారం రవీంద్రభారతిలో మెగా సిటీ నవకళావేదిక ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సృష్టిలో ఆ దేవుడి తర్వాత ప్రతిఒక్కరూ నమస్కరించే వ్యక్తులు వైద్యులు అని కొనియాడారు. అనంతరం వివిధ విభాగాల్లో విశేష సేవలందిస్తున్న పలువురు వైద్యులకు వైద్య శిరోమణి అవార్డులను ప్రదానం చేశారు. సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞ శర్మ, అపోలో ఆస్పత్రి వైద్యులు డాక్టర్ ఆశీష్ చౌహాన్, నిమ్స్ ఫ్యాకల్టీ డాక్టర్ ఎస్.రామ్మూర్తి, సంస్థ అధ్యక్షుడు మల్లికార్జున్‌రావ్, నిర్వాహకులు, రాఘవ పాల్గొన్నారు.

వైద్యులు దైవంతో సమానం..

సుల్తాన్‌బజార్: వైద్యులు దైవంలాంటి వారని టీఎస్ఎంఎస్ ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం కోఠిలోని డీఎంఈ ఆడిటోరియంలో తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఆయన హాజరై వైద్యులతో కలిసి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైద్యులను ఘనంగా సత్కరించారు. టీవీపీ కమిషర్ అజయ్‌కుమార్, డీఎంహెచ్‌ఓలు డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డాక్టర్ వెంకటేశ్వర్లు, సంఘం రాష్ట్ర అధ్యక్షులు కత్తి జనార్దన్ పాల్గొన్నారు.

సమాజంలో వైద్యుల పాత్ర ఎంతో కీలకం..

సమాజంలో వైద్యుల పాత్ర కీలకమైందని, వైద్య రంగాన్ని మరింత పటిష్టం చేయాలని లోక్ సత్తా అధినేత డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ మెడికల అసోసియేషన్ (ఐఎంఏ) సిటీ బ్రాంచ్ ఆధ్వర్యంలో శనివారం కోఠిలోని ఐఎంఏ ఆడిటోరియంలో వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా జయప్రకాష్ నారాయణ హాజరై వైద్యులను ఘనంగా సత్కరించారు. ఉమాకాంత్ గౌడ్, కోశాధికా డాక్టర్ విజయ్‌కుమార్, టీవీ శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ మీనాక్షి పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస తదితరులు

గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో..

గోల్కొండ: వైద్యులు ప్రత్యక్ష దైవాలు అని గోల్కొండ ఏరియా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహర్ ఉల్లా అన్నారు. శనివారం ఆస్పత్రిలో డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది వైద్యులు సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మజహర్ ఉల్లా మాట్లాడుతూ.. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. ఆస్పత్రి ఆర్ఎంఓ మహ్మద్ ఖాజా, రవూఫ్ ఉద్దీన్, డాక్టర్ తస్నీమ్ మెహర్, డాక్టర్ సౌజన్య, ఫాతిమా, ఏఓ డాక్టర్ శ్రీనిరావు ఉన్నారు. అదే విధంగా గుడిమల్కాపూర్‌లోని యూపీహెచ్‌సీలో డాక్టర్స్ డే సంబరాలు ఘనంగా జరిగాయి. బీజేపీ నాయకులు దేవర వంశీ డాక్టర్ శ్రీకాంత్, ఆస్పత్రి సిబ్బందిని సన్మానించారు.

పిల్లలకు సకాలంలో వైద్యం అందించాలి..

జియాగూడ: పిల్లలకు సకాలంలో వైద్యం అందించినట్లయితే వ్యాధులబారి నుంచి సురక్షితంగా కాపాడుకోవచ్చని చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ మంతటి వినయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం డాక్టర్స్ డేను పురస్కరించుకుని జియాగూడ శాంతినగర్‌లో గల శ్లోకా స్కూల్‌లో ఏర్పాటైన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వర్, డివిజన్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మంతటి నర్సింహ, వైస్ ప్రిన్సిపాల్ అమితాచరణ్ పాల్గొన్నారు.

ఉస్మానియాలో..

అఫ్జల్‌గంజ్: నిస్వార్థంగా పేద రోగులకు చేసేది పవిత్రమైంది వైద్య వృత్తి అని ఉస్మానియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి నాగేందర్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన చాంబర్‌లో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అదనపు సూపరింటెండెంట్ డాక్టర్ త్రివేణి, ఆర్ఎంఓలు డాక్టర్‌లు శేషాద్రి, ఎండీ రఫీ, బండారి శ్రీనివాస్, సాయిశోభా, అనురాధ, కవితతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పోలీసుల బృందం డాక్టర్ నాగేందర్‌కు మిఠాయిలు తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు.



ఆర్ఎంఓలతో కలిసి కేక్ కట్ చేస్తున్న డా. నాగేందర్



శాంతినగర్ శ్లోకా స్కూల్‌లో ..



గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో డాక్టర్స్ డే సంబరాలు

పాఠశాల దశ నుంచే క్రమశిక్షణను అలవర్చుకోవాలి



చాంద్రాయణగుట్ట: విద్యార్థులు పాఠశాల దశ నుంచే క్రమశిక్షణను అలవర్చుకోవాలని మేకలబండ సెయింట్ అరబిందో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రతిభా వర్మ అన్నారు. పాఠశాల 44వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు రజ్జులాల్ వర్మ, ఉపాధ్యక్షులు టీవీ నారాయణరావుకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి చంద్ర ప్రకాష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

బోనాల జాతరకు ఏర్పాట్లు

చార్మినార్: బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు సంబంధిత ప్రభుత్వ విభాగాల అధికారులు ఇప్పటికే తగిన ఏర్పాట్లు చేశారని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకులాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. శనివారం మీరాలంమండి మహంకాళేశ్వర అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమెరికా పర్యటన సందర్భంగా ఆయన ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాలోని తానా సభలకు హాజరవుతున్నానన్నారు. మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య, ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ ప్రధాన కార్యదర్శి గాజుల రాహుల్, కాట రమేష్, చలువాది కిషోర్ పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న డాక్టర్ వకులాభరణం కృష్ణమోహన్‌రావు

ప్రత్యేక పూజలు



రథయాత్రలో పూజలు నిర్వహిస్తున్న ఆశీష్‌కుమార్‌యాదవ్

అబిడ్స్: ఆషాఢమాసం రతయాత్రలో గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఆశీష్‌కుమార్‌యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గౌలిగూడ ఆలయం వద్ద జరిగిన రథయాత్రలో ఆశీష్‌కుమార్‌యాదవ్ పూజలు నిర్వహించి ప్రసంగించారు. ఆలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.

విరాళంగా మారుతి ఎకో వాహనాలు



సాక్షి, సిటీబ్యూరో: నగరంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 68వ బ్యాంక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోఠిలోని హెడ్ ఆఫీస్ వేదికగా పలు సీఎస్ఆర్ కార్యక్రమాలను జరిపారు. ఇందులో భాగంగా సంస్థ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ జింగ్రాన్ మారుతి ఎకో వాహనాలను ఫ్రెండ్స్ ఫౌండేషన్, స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్‌లకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎంలు మంజు శర్మ, దెబాషిష్ మిత్ర, బిద్యా రాజా, పాణిగ్రహి, జితేంద్ర కుమార్ శర్మ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే ఇప్పించండి



డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనికి వినతిపత్రం అందజేస్తున్న రామిరెడ్డి తదితరులు

అబిడ్స్: పెన్షన్ పేమెంట్ యూనిట్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే ఇప్పించాలని ఆ యూనిట్ అధ్యక్షుడు రామిరెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీఓస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ఎం.ముజీబ్ హుస్సేనికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ.. పెన్షన్ పేమెంట్ యూనిట్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, పాత బకాయిలు ఇప్పించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో విక్రమ్ కుమార్, వరద రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథావిష్కరణ



గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ద్వారక తిరుమలరావు

గన్‌ఫౌండ్రీ: వాడుక భాషలో రచనలను ప్రారంభించి ప్రజలకు పఠనాసక్తిని పెంచిన గొప్ప రచయిత కొవ్వలి లక్ష్మీనరసింహారావు అని ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ ఎండీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు అన్నారు. శనివారం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో కొవ్వలి లక్ష్మీనర్సింహారావు 111వ జయంతిని పురస్కరించుకుని ఆయన రచించిన చాటు మనిషి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ రచయిత్రి ప్రొఫెసర్ సిహెచ్.సుశీలమ్మకు కిన్నెర–కొవ్వలి స్మారక పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐపీఎస్ అధికారి రావులపాటి సీతారామారావు, సినీనటుడు తనికెళ్ల భరణి, సాహితీవేత్త ఓలేటి పార్వతీశం, కిన్నెర కార్యదర్శి మద్దాలి రఘురామ్ పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

జియాగూడ: పురానాపూల్ జాతీయ రహదారిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసిన ఘటన కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. సౌత్‌ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ టీమ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్, కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అప్పర్ ధూల్‌పేట్‌కు చెందిన సునీల్‌సింగ్ (28) పాన్‌షాప్ నిర్వాహకుడు. ఆసిఫ్‌నగర్‌కు చెందిన నందకిశోర్ సింగ్(29) ఎలక్ట్రీషియన్, స్విగ్గి డెలివరీ బాయిలు వీరు గత కొంత కాలంగా పురానాపూల్ జాతీయ రహదారిలో గల పీయూష్ పాన్‌షాప్ నుంచి గంజాయిని విక్రయిస్తున్నారు. ఇటీవల నందకిశోర్ విశాఖ పట్టణంలోని వంశీ అనే వ్యక్తి నుంచి రూ.24 వేలకు 6 కిలోల గంజాయిని కొనుగోలు చేసి పీయూష్ పాన్‌షాప్ ఓనర్ సునిల్ సింగ్‌కు 4 కిలోల గంజాయిని రూ.28 వేలకు విక్రయించి మిగతా 2 కిలోలు ఇంట్లో పెట్టుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసు పీయూష్ పాన్ షాప్, కార్వాన్‌లోని నందకిశోర్ ఇంటిపైన దాడిచేసి స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో సౌత్‌ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ టీం ఎస్ఐలు సి.రాఘవేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కారు బీభత్సం

డబీర్‌పురా: వేగంగా దూసుకొచ్చిన ఓ కారు డివైడర్‌ను ఢీకొనడంతో డివైడర్ రేలింగ్ ధ్వంసమైన ఘటన డబీర్‌పురా పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. చంచల్‌గూడకు చెందిన ఫరాన్ యాకుబ్ డబీర్‌పురా ఫ్లైఓవర్ మీదుగా డబీర్‌పురా దర్వాజకు తన కారులో వెళ్తున్నాడు. ఈ క్రమంలో అక్కడున్న డివైడర్ రేలింగ్‌ను బలంగా ఢీకొట్టడంతో ధ్వసమైంది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని, అయితే రేలింగ్ ధ్వంసానికి కారణమైన ఫరాన్ యాకుబ్‌పై కేసు నమోదు చేసిననట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

నేడు సామూహిక తొట్టెల ఊరేగింపు



పూలతో అలంకరణ పనులను పరిశీలిస్తున్న జగదీష్‌యాదవ్

లంగర్‌హౌస్: గోల్కొండ జగదాంబిక బోనాల ఉత్సవాల్లో భాగంగా నేడు సామూహిక తొట్టెలల ఊరేగింపు నిర్వహించనున్నారు. నాల్గవ పూజ సందర్భంగా లంగర్‌హౌస్ నుంచి నిర్వహించే సామూహిక తొట్టెలల ఊరేగింపు కార్యక్రమానికి ప్రముఖులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. నగరంలోని ప్రముఖ ఆలయాలతో పాటు వివిధ జిల్లాల ఆలయాల నుంచి లంగర్‌హౌస్‌కు తొట్టెలలు తీసుకురానున్నారు. లంగర్‌హౌస్ చౌరస్తా నుంచి మార్కెట్ రోడ్డు, చెరువు, చోటాబజార్, బడా బజార్ మీదుగా గోల్కొండ కోటపైకి తొట్టెలల సామూహిక ఊరేగింపు ఉంటుంది.

ట్రాఫిక్ నిబంధనలు..

ఆదివారం సామూహిక తొట్టెలల ఊరేగింపు కారణంగా లంగర్‌హౌస్, టోలీచౌకి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు అమలుపరచనున్నట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు తెలిపారు. లంగర్‌హౌస్ ఇంద్రారెడ్డి ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద మెహిదీపట్నం వైపు వెళ్లే దారిని పూర్తిగా మూసివేయనున్నామన్నారు. లంగర్‌హౌస్ చౌరస్తా నుంచి చోటాబజార్ మీదుగా గోల్కొండ వరకు మధ్యాహ్నం 12 గంటల తర్వాత వాహనాలకు అనుమతి లేదన్నారు. రాందేవ్‌గుడ వైపు నుంచి కోటకే వచ్చే వాహనాలు మసీదు వద్ద పార్కు చేయాలని, 12 గంటల తర్వాత ఈ దారి వెంబడి కోటకు వాహనాలను అనుమతించబోమని తెలిపారు.

సామూహిక ఊరేగింపునకు ఏర్పాట్లు పూర్తి

సామూహిక తొట్టెలల ఊరేగింపునకు ఏర్పాట్లు పూర్తయ్యాయని గోల్కొండ జగదాంబిక ఆలయ కమిటీ చైర్మన్ ఆరెల్ల జగదీష్‌యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు లంగర్‌హౌస్ చౌరస్తా నుంచి గోల్కొండకు వెళ్లే దారిలో ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం జగదీష్‌యాదవ్ మాట్లాడుతూ.. అధికారికంగానే ఆదివారం దాదాపు 68 తొట్టెలలు లంగర్‌హౌస్‌కు వివిధ ప్రాంతాల నుంచి తరలిరానున్నాయన్నారు. మధ్యాహ్నం తరువాత సామూహికంగా తొట్టెలల ఊరేగింపు ప్రారంభం అవుతుందన్నారు. గోల్కొండ కోట ప్రవేశ ద్వారం వద్ద, కోటపై ఆలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశామన్నారు. ఈ ఏర్పాట్లలో కమిటీ సభ్యులు రాంకుమార్, విజయలక్ష్మి, దిలీప్‌కుమార్, శ్రీకాంత్, నర్సింగ్‌రావు ఉన్నారు.

22 కేటగిరీలకు ఎఫ్‌టీసీసీఐ ఎక్సలెన్స్ అవార్డులు



ఎక్సలెన్స్ అవార్డు వివరాలను వెల్లడిస్తున్న అనిల్ అగర్వాల్

ఈనెల 3న ప్రదానం

నాంపల్లి: తెలంగాణ వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య (ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ)– ఎఫ్‌టీసీసీఐ ఎక్సలెన్స్ అవార్డులు–2023 విజేతల జాబితాను ప్రకటించారు. ఈ అవార్డులను జూలై 3న హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ప్రదానం చేస్తున్నట్లు ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు అనీల్ అగర్వాల్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం రెడ్‌హిల్స్‌లోని ఫెడరేషన్ హౌస్‌లో ఎంపికైన ఎఫ్‌టీసీసీఐ ఎక్సలెన్స్ అవార్డుల వివరాలను వెల్లడించారు. ఈ ఏడాది 23 కేటగిరిల్లో నామినేషన్లు ఆహ్వానించగా 22 కేటగిరీల్లో మాత్రమే నామినేషన్లు అందాయి. ఎక్సలెన్స్ ఇన్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాల్లో ఎలాంటి నామినేషన్ రాలేదు. ప్రతిఏటా 22 కేటగిరీల్లో అవార్డులను అందజేస్తూ వచ్చేది. కానీ ఈ ఏడాది బెస్ట్ స్టార్టప్ ఆఫ్ ది ఇయర్ అనే కొత్త కేటగిరిని ప్రవేశపెట్టారు. ఎంపికైన కంపెనీలకు జూలై 3న హెచ్ఐసీసీలో జరిగే అవార్డుల ప్రదానోత్సవ సభలో పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అందేస్తారని అనీల్ అగర్వాల్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌టీసీసీఐ ఎక్సలెన్స్ అవార్డు కమిటీ చైర్మన్ అరుణ్ లుహరుక, సీనియర్ ఉపాధ్యక్షులు మీలా జయదేవ్, ఉపాధ్యక్షులు సురేష్ కుమార్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి: ఆర్.కృష్ణయ్య



నిరసన వ్యక్తం చేస్తున్న కృష్ణయ్య తదితరులు

విజయనగర్‌కాలనీ: బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.5 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం మాసబ్‌ట్యాంక్‌లోని బీసీ సంక్షేమభవన్‌ను వందలాది మంది విద్యార్థులతో కలిసి ముట్టడించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ తదితర కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు ఫీజులు మొత్తం ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. కళాశాల విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇస్తున్న మాదిరిగా సంవత్సరానికి రూ.20 వేల స్కాలర్‌షిప్‌ను మన రాష్ట్రంలో కూడా ప్రతి విద్యార్థికి మంజూరు చేయాలన్నారు. బీసీ నాయకులు ఎర్ర సత్యనారాయణ, నీల వెంకటేష్, సుధాకర్, బీసీ వెంకట్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులకు సీపీఆర్‌పై అవగాహన



కార్యక్రమంలో పాల్గొన్న ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ వర్మ, టీటీఐ ఎస్ఐ సీహెచ్ జ్యోతి, టీఎక్స్ డాక్టర్లు

అబిడ్స్: సీపీఆర్‌తో ఎవరైన అత్యవసర ప్రమాదంలో ఉన్నప్పుడు బతికించే విధంగా ట్రాఫిక్ పోలీసులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ జి.శంకర్‌రాజు ఆదేశాల మేరకు టీటీఐ బేగంపేట ఎస్ఐ.సీహెచ్ జ్యోతి, టీఎక్స్ ఆస్పత్రి డాక్టర్ల బృందం అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో అవగాహన కల్పించారు. రోడ్లపై అకస్మాత్తుగా గుండెనొప్పులతో పడిపోయినప్పుడు ట్రాఫిక్ పోలీసులు సీపీఆర్ చేసి వెంటనే వారికి జీవంపోసే విధంగా ఆస్పత్రికి తరలిస్తారు. అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ వర్మతోపాటు ఎస్ఐలు, సిబ్బందికి సీపీఆర్‌పై టీఎక్స్ ఆస్పత్రి డాక్టర్లు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రియాజ్, డాక్టర్ శాంతిని, బీఎంఓ.బిందులు పవర్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ. సీపీఆర్‌పై అవగాహన కల్పించడం ఎంతో సంతోషకరమన్నారు.

బోనాల వేడుకలకు భారీ ఏర్పాట్లు



జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆనంద్‌కుమార్ గౌడ్

అబిడ్స్: బోనాల వేడుకలకు గోషామహల్ నియోజకవర్గంలో అన్ని ఆలయాల వద్ద జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తామని జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్ తెలిపారు. జాంబాగ్‌తో పాటు గోషామహల్ నియోజకవర్గం నలుమూలలా ఆలయాల వద్ద వేగవంతంగా పనులు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్‌గౌడ్ రవికిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ.. జూలైలో జరిగే బోనాల వేడుకలకు జీహెచ్ఎంసీ పరిధిలోని ఇంజినీరింగ్, విద్యుత్, శానిటేషన్, ఇతర అధికారులు అందరూ వేగవంతంగా పనులు చేసే విధంగా తాను ఆదేశాలు ఇచ్చానని తెలిపారు. ఆనంద్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. మంత్రి తలసాని సహకారంతో గోషామహల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు నందుకుమార్ పాల్గొన్నారు.

గుడిమల్కాపూర్‌లోని సమస్యలు పరిష్కరించాలి



గోల్కొండ: గుడిమల్కాపూర్ డివిజన్‌లో డ్రైనేజీ సమస్య తీవ్రరూపం దాల్చిందని, అధికారులు సమస్యలను పట్టించుకోవడం లేదని బీజేపీ నాయకులు దేవర వంశీ అన్నారు. శనివారం ఆయన డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. తాళ్లగడ్డ పర్యటించిన స్థానికులు ఆయనకు తమ బస్తీలో నెలకొని ఉన్న సమస్యలను వివరించారు. దివంగత గుడిమల్కాపూర్ కార్పొరేటర్ దేవర కరుణాకర్ ఉన్నప్పుడు సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారమయ్యేవని, ఆయన మరణం తరువాత అధికారులు డివిజన్‌ను గాలికి వదలేశారని ఆయన అన్నారు. బీజేపీ నాయకులు అశోక్ యాదవ్, ప్రభు పూజారి, అశ్విన్‌మోదీ, మధుసూదన్, నాగరాజ్, సందేశ్ యాదవ్, శ్రీకాంత్ సాగర్ తదితరులున్నారు.